dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | సపుంటి: 01 | సంచిక: 21 | 02 బుధవారం, ఆగస్టు 2026

# పింఛన్లతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**భీమవరం డీసీ**

పింఛన్ల ద్వారా పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపి, సమాజంలో వృద్ధులు మరియు నిరాశ్రయులకు ప్రాధాన్యతతో కూడిన గౌరవాన్ని కల్పించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పింఛన్ల నిమిత్తం ఇప్పటివరకు రూ.75,503 కోట్లు వెచ్చించామని, ఆ మొత్తంతో ఏకంగా మూడు పోలవరం ప్రాజెక్టులను నిర్మించవచ్చని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వమే ధ్యేయంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా డ్వాక్రా సంఘాలు, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపడుతున్నామని సీఎం చెప్పారు. త్వరలోనే మహిళల కోసం ప్రత్యేక ఉచిత ఏసీ బస్సులు, ఆర్టీసీలో మహిళా డ్రైవర్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. అలాగే గృహ విద్యుత్ వినియోగదారుల కోసం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని, ప్రతి ఇంట్లో ఒక చిన్న పారిశ్రామికవేత్తను తయారుచేసేలా 'వన్ హౌస్ – వన్ ఆంత్రప్రెన్యూర్' విధానాన్ని అమలులోకి తెచ్చామని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 5.90 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మరో 5 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వినాయక చవితి నాటికి గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తరలించి సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్



కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సీఎం, ఆ పార్టీ అభివృద్ధిని అడ్డుకునే విధంగా ప్రవర్తిస్తోందని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను నిలిపివేసేందుకు 350కి పైగా పిటిషన్లు వేశారని, బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే కోర్టులను ఆశ్రయించి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గడిచిన మూడేళ్లలో తాము రూపాయి కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదని, గత ప్రభుత్వం రూ.32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసిందని గుర్తుచేశారు. ఎంతమంది అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర ప్రగతిని, సంక్షేమాన్ని ఆపేది లేదని, రాబోయే జనవరి నుంచి 'సంజీవని' పథకం ద్వారా వైద్యాన్ని ప్రజల ముంగిట్లోకి తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు మరో 5 ఎస్-400

## రష్యాతో ఒప్పందానికి సన్నాహాలు



**న్యూఢిల్లీ డీసీ :**

గగనతల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఆపరేషన్ సింధూర్ సమయంతో పాటు ఇటీవల శత్రుదేశాల నుంచి ఎదురైన ముప్పులను సమర్థవంతంగా అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన రష్యన్ తయారీ 'ఎస్-400 ట్రయంఫ్' క్షిపణి వ్యవస్థలను మరిన్ని కొనుగోలు చేసేందుకు భారత రక్షణ శాఖ మొగ్గు చూపుతోంది. భారత వైమానిక దళ అవసరాల నిమిత్తం మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు సంబంధించి జారీ చేసిన టెండర్‌కు రష్యా సానుకూలంగా స్పందించింది. భారత్‌కు ఈ ఐదు కొత్త వ్యవస్థలను విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు రష్యా రక్షణ వర్గాలు ధ్రువీకరించాయి. భారత సైనిక దళాల్లో 'సుదర్శన్' అని పిలుచుకునే ఈ ఎస్-400 క్షిపణి వ్యవస్థ గతంలో ఎన్నో సార్లు తన సత్తా చాటుకుంది. పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఒక టాక్ షోలో వెల్లడించిన వివరాల ప్రకారం.. పాకిస్థాన్ వైమానిక దళానికి

# నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కీలక మార్పులు

**అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి**

**న్యూఢిల్లీ డీసీ :**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ చందాదారులకు సంస్కరించబడిన కొత్త నిబంధనలను పెన్షన్ ఫండ్ నియంత్రణ, అభివృద్ధి సంస్థ ప్రకటించింది. ఆగస్టు 28న జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఈ మార్పులను వెల్లడించింది. ఇవి 2026 అక్టోబర్ 1 నుంచి అధికారికంగా అమల్లోకి రానున్నాయి. పెట్టుబడిదారులకు స్పష్టతనివ్వడం, తమ రిస్క్ ప్రొఫైల్‌కు తగిన పథకాలను ఎంచుకోవడాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త విధివిధానాలను రూపొందించారు. కొత్త నిబంధనల ప్రకారం, ఎన్‌పీఎస్ పథకాలను ఈక్విటీ పెట్టుబడుల శాతం ఆధారంగా ఐదు వేర్వేరు కేటగిరీలుగా వర్గీకరిస్తారు:

కేటగిరీ (అగ్రెసివ్ గ్రోత్): 80 నుంచి 100 శాతం ఈక్విటీ కేటాయింపులు ఉన్న పథకాలు. ఇవి అత్యంత అధిక రిస్క్‌తో కూడుకున్నవి.

కేటగిరీ-దీ (హై గ్రోత్): 60 నుంచి 80 శాతం ఈక్విటీ ఉన్న పథకాలు. ఇవి అధిక రిస్క్ వర్గంలోకి వస్తాయి. కేటగిరీ-జ (బ్యాలెన్స్‌డ్ గ్రోత్): 35 నుంచి 60 శాతం ఈక్విటీ కేటాయింపులు ఉన్న పథకాలు. ఇవి మధ్యస్థ రిస్క్ కలిగినవి.

కేటగిరీ-ఞ (కన్జర్వేటివ్): 10 నుంచి 35 శాతం ఈక్విటీ ఉన్న పథకాలు.

కేటగిరీ-జు (డెట్ ఆధారిత): 0 నుంచి 10 శాతం మాత్రమే ఈక్విటీ ఉండే పథకాలు. ఇవి డెట్ సాధనాలలో ఎక్కువ పెట్టుబడి పెడతాయి.

ఈ కొత్త వర్గీకరణ ద్వారా ఏ ఒక్క పథకం కూడా ఒకేసారి రెండు కేటగిరీల పరిమితుల్లోకి రాకుండా స్పష్టమైన సరిహద్దులు నిర్దేశించారు.

దీంతో పాటు, అక్టోబర్ 1 నుంచి 'పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్' (ౡశీ) ద్వారా కొత్తగా ఎన్‌పీఎస్ ఖాతా తెరిచే చందాదారులకు ప్రతి ప్రాన్ (ూ=ూచీ) పై రూ. 200ల వన్-టైమ్ ఛార్జీని వసూలు చేయనున్నారు. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా, ప్రతి త్రైమాసికానికి రూ. 50 చొప్పున యూనిట్లను రద్దు చేయడం ద్వారా క్రమంగా రాబడతారు.

అలాగే పెట్టుబడిదారులు ఏ పథకాన్ని ఎంచుకోవాలన్నా పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా ్రాఖీ=ఱూ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇకపై పథకం పేరు, పెన్షన్ ఫండ్ వివరాలు, ప్రారంభ తేదీ,

➢ మిగతా 2వ పేజిలో..

# భారత్ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతం

**స్వదేశీ పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ డీసీ:**



ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సరఫరా వ్యవస్థలలో ఆటంకాలు మరియు ఆర్థిక సంక్షోభాలు నెలకొన్నప్పటికీ, భారత్ 7.8 శాతంతో మెరుగైన జీడీపీ వృద్ధి రేటును సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నమోదైన ఈ అసాధారణ ప్రగతి దేశ ప్రజల సమష్టి శక్తికి, పట్టుదలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. ప్రస్తుతం కిర్గిజిస్తాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, ఇన్స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ఇది అధికమని, ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడటం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు మరోసారి 'ఆత్మనిర్భరత' మరియు 'స్వదేశీ' మంత్రాన్ని గుర్తుచేశారు. విదేశీ మారక నిల్వలను ఆదా చేసేందుకు మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజలంతా స్వదేశీ వస్తువులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనవసరంగా విదేశీ పర్యటనలు చేయడం, విదేశాల్లో 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' నిర్వహించడం వంటి వాటికి దూరంగా ఉండాలని, వివాహాది శుభకార్యాలను భారత్‌లోనే జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అవసరం లేకపోతే బంగారం కొనుగోలు చేయడం తగ్గించాలని, స్థానికంగా తయారైన ఉత్పత్తులు మరియు సేవలను ఎక్కువగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

దేశం స్వాతంత్ర్యం పొంది 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్)గా మారాలనే లక్ష్య సాధనలో 140 కోట్ల మంది ప్రజల ఐక్యత, కృషి కీలకపాత్ర పోషిస్తాయని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. నిరాశావాదులు చేసే అసత్య ప్రచారాలను పక్కన పెట్టి, దేశ ప్రగతిని పండుగలా జరుపుకోవాలని ఆయన ప్రజ కోరారు.

# మరోసారి తెరపైకి సింధూ జలాల వివాదం

**ఎస్సీఓ సదస్సులో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ డీసీ :**

భారత్-పాకిస్తాన్ మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న సింధూ నదీ జలాల వివాదం అంతర్జాతీయ వేదికపై మరోసారి చర్చనీయాంశమైంది. ది హేగ్‌లోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం (కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్) ఇచ్చిన తీర్పును భారత్ తిరస్కరించిన నేపథ్యంలో, షాంఘై సహకార సంస్థ సదస్సులో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. షాంఘై సహకార సంస్థ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ భేటీలో మాట్లాడిన ఆయన,

➢ మిగతా 2వ పేజిలో..

# ఐఅండ్ పీఆర్ జేడీ జగన్ కు అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి

**. అభినందనలు తెలియజేసిన టీడబ్ల్యూజే**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఎడిటర్ డిఎస్ ప్రసాద్**



**డిసి ప్రతినిధి శంకరపట్నం**
ఐ అండ్ పి ఆర్ జె డి జగన్ కు అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందడంతో టి యు డబ్ల్యు జె యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఎడిటర్ డిఎస్ ప్రసాద్ తో పాటు మరికొంతమంది నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జగన్ కు మంగళవారం శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడారు. రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జాయింట్ డైరెక్టర్ డి ఎస్. జగన్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ టీడబ్ల్యూజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తో పాటు పలువురు అభినందనలు తెలిపారు. మంగళవారం ఆయన పలువురు జర్నలిస్ట్ నాయకులతో కలిసి మాసబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ ఐఅండ్ పీఆర్ కార్యాలయం లో జగన్ ను కలిసి పూలబోకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. వివిధ హోదాల్లో పనిచేసిన డిఎస్ జగన్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించడం అభినందనీయమని, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిషనల్ డైరెక్టర్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు జర్నలిస్టు సంఘం నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వై.సురేష్ బాబు , ఎడిటర్ న్యూస్ రీడర్, డి. యస్. ప్రసాద్, తెలంగాణ న్యూస్, ఎడిటర్, గోపి రెడ్డి సంపత్ సి. ఇ. ఓ. న్యూస్ అడ్డ, కరణ్, తదితరులు ఉన్నారు.

## దేశగౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకోం...

**మొదటిపేజీ తరువాయి..** దేశ గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. న్యూయార్క్‌లోని ప్రసిద్ధ మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సభకు ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ హాజరయ్యారు. ఈ సభ జరుగుతున్న సమయంలో స్టేడియం వెలుపల కొందరు ఖలిస్థానీ వేర్పాటువాదులు నిరసన తెలుపుతూ, ఒక వ్యక్తి భారత జాతీయ జెండాను తన కాలికి చుట్టుకుని అత్యంత నీచంగా అవమానించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో, సదరు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు వారిని గుర్తించడంలో అమెరికా ప్రభుత్వం సహకరించాలని నెటిజన్లు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ సభలో ప్రసంగించిన మోహన్ భగవత్, విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కర్మభూమి పట్ల బాధ్యతగా ఉంటూ ఆదర్శవంతంగా జీవించాలని పిలుపునిచ్చారు.

## భూభారతితో శాశ్వత పరిష్కారం

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో దశాబ్దాల భూ సమస్యలకు 'భూ భారతి' రీ-సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభించిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దాదాపు 60 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆధార్, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన కొత్త పట్టాదార్ పాస్‌బుక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత 125 ఏళ్లలో ఎప్పుడూ సమగ్ర భూ సర్వే జరగలేదని, గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన 'భూ భారతి' చట్టం ద్వారా రాష్ట్రాన్ని భూ వివాదాలు లేని ప్రాంతంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు.

అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే, నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. 22ఏ నిషేధిత జాబితా తదితర అంశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు తహసీల్దార్లు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్లోబల్ సమ్మిట్ - 2026'ను అత్యంత విజయవంతానికి కృషి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026'ను అత్యంత విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సమన్వయంతో పనిచేయాలని

# భారత్ మరో ఘన విజయం

**మొదటిపేజీ తరువాయి..** ఉన్నప్పటికీ వ్యవసాయ రంగం పటిష్టంగా నిలవడం భావి త్రైమాసికాలపై ఆశలను పెంచిందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థపై దుష్ప్రచారం చేస్తున్న విపక్షాలకు మరియు నిరంతరం కించపరిచేలా మాట్లాడే వారికి ఈ జీడీపీ గణాంకాలు గట్టి సమాధానమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మౌలిక సదుపాయాలు, డిజిటలైజేషన్, వ్యాపార సౌలభ్యం వంటి రంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలు దేశాన్ని వేగంగా ముందుకు నడిపిస్తున్నాయన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి కృషితో సాధించిన ఈ ఫలితాలు, 2047 నాటికి రూపుదిద్దుకోనున్న 'వికసిత్ భారత్' లక్ష్యానికి బలమైన ముందడుగు అని స్పష్టం చేశారు.

## బాణాసంచా కర్మాగారంలో ఘోర పేలుడు

**మొదటిపేజీ తరువాయి..** దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున పరిహారం ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గ్లోబల్ హబ్‌గా తీర్చిదిదడమే లక్ష్యం

తెలంగాణను సెమీకండక్టర్ తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జర్మనీకి చెందిన జీఐబీఏ ప్రతినిధి బృందంతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో సెమీకండక్టర్లు, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ వంటి కీలక రంగాలలో ఉన్న విస్తృత పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరించారు. జర్మనీకి చెందిన ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని ప్రతినిధులను ఆయన కోరారు.

జర్మనీ మరియు ఐరోపా మార్కెట్లకు తెలంగాణ నుంచి ఎగుమతులను సులభతరం చేసేందుకు 'తెలంగాణ-జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక వసతులు మరియు ఆకర్షణీయమైన పెట్టుబడి ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్మనీకి చెందిన అత్యాధునిక సాంకేతికతను తెలంగాణలోని నైపుణ్యంతో కూడిన మానవ వనరులతో అనుసంధానించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026' గురించి జర్మనీ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించి, వారిని భాగస్వామ్యులు చేయాలని కోరారు.

హైదరాబాద్‌లోని అంబర్‌పేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేసీఆర్ ప్రతిపక్ష నేతగా పూర్తిగా వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. ఈ 1000 రోజుల్లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో కేసీఆర్ ప్రజాధనం నుంచి రూ. 1.24 కోట్ల వేతనాన్ని స్వీకరించారని, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇల్లు, భద్రత ఇతర వసతుల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 22.24 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. విధులకు సరిగ్గా హాజరుకాని ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లే, జనం కోసం బయటకు రాని కేసీఆర్ కూడా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రాజీనామాను కోరుతూ సెప్టెంబర్ 1 నుంచి ఊరూరా 6 రోజుల పాటు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత బీఆర్‌ఎస్ పాలనలోని 10 ఏళ్ల అభివృద్ధికి, తమ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలనకు మధ్య తేడాపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సముచిత పదవులు కట్టబెట్టామని తెలిపారు. అలాగే వైద్య రంగానికి సంబంధించి కీలక ప్రకటనలు చేశారు:ఉస్మానియా ఆస్పత్రిని 2,000 పడకలతో పునర్నిర్మించి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని చెప్పారు.నిర్మిస్తున్న టిమ్స్ (౧×మీా) ఆస్పత్రులకు ప్రముఖుల పేర్లు పెడుతున్నట్లు ప్రకటించారు:సనత్‌నగర్ టిమ్స్: మర్రి చెన్నారెడ్డి అల్వాల్ టిమ్స్: టి. అంజయ్య ఎల్బీనగర్ టిమ్స్: కొండా లక్ష్మణ్ బాపూజీ వరంగల్ టిమ్స్: ప్రొఫెసర్ జయశంకర్1931 తర్వాత దేశంలో సమగ్ర కులగణన చేయడానికి ఏ నాయకుడు ముందుకు రాలేదని, కానీ తమ ప్రభుత్వం కులగణన నిర్వహించిందని గుర్తు చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశంలో జనగణన, కులగణన చేపడుతుందో లేదో స్పష్టం చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘోర రైలు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** బంధువుల ఇంటికి వచ్చిన వీరు, సోమవారం తిరిగి హిందూపురం ప్రయాణమయ్యే క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. సమాచారం అందుకున్న యలహంక రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడితో భేటీ

**మొదటిపేజీ తరువాయి..** కీలకమని, సమస్యలను యుద్ధాల ద్వారా కాకుండా దౌత్య చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ నౌకాయానం, వాణిజ్య ప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలగకూడదని భారత్ సూచించింది. అలాగే, ౯జూ సదస్సు విరామంలో ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయి ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు.

## భూ భారతి, 22ఏ జీవోపై సిద్దిపేటలో బీజేపీ మహాధర్నా

భూ భారతి విధానం మరియు 22ఏ (నిషేధిత భూముల) జాబితా వల్ల దాదాపు 50 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలో మహాధర్నా నిర్వహించారు.
రాంచందర్ రావు వ్యాఖ్యలు: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధరణి విధానం కంటే కాంగ్రెస్ తెచ్చిన భూ భారతి మరీ అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. సర్వే నంబర్ 03లో కొన్ని ప్లాట్ల సమస్యల వల్ల వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారని తెలిపారు. 22ఏ జాబితాపై శ్వేతపత్రం విడుదల చేయాలని, స్వతంత్ర సంస్థచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
రఘునందన్ రావు హెచ్చరిక: కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లయిందని మండిపడ్డారు. భూములు విక్రయించడమే అభివృద్ధిగా ప్రభుత్వం భావిస్తోందని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 7వ తేదీలోగా 22ఏ జీవోను తొలగించకపోతే అసెంబ్లీ ముట్టడికి దిగుతామని హెచ్చరించారు.

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని విద్యారంగంలో అగ్రగామిగా నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉమాపూర్ పరిధిలోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలలో రూ. 15 కోట్లతో నిర్మించనున్న హాస్టల్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు.
అభివృద్ధి సంక్షేమ ప్రణాళికలు: వచ్చే విద్యా సంవత్సరం నాటికి హాస్టల్ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని, కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు.
నూతన విద్యా సంస్థలు: నియోజకవర్గ పరిధిలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, నవోదయ పాఠశాలలతో పాటు ట్రిపుల్ ఐటీ బ్రాంచ్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించారు. అలాగే హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ, నూతన స్టేడియం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలు: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ మరియు ఐవీఎఫ్ (×ఎఖీ) సేవలను దశలవారీగా జిల్లాలకు విస్తరించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గాంధీ, పేట్లబురుజు ఆస్పత్రుల్లోని ఐవీఎఫ్ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 39,802 మందికి ఫెర్టిలిటీ సేవలు, 545 ఐవీఎఫ్ కేసులు, 521 ఐయూఐ ప్రక్రియలను దిగ్విజయంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు.

మరొకవైపు, ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో ఏఆర్‌టీ (ూా౯), సరోగసీ చట్టాల అమలుపై కఠిన నిఘా ఉంచామని, నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో రిజిస్టరైన 477 సెంటర్లలో ఇప్పటికే 379 చోట్ల తనిఖీలు పూర్తి చేశామని, లోపాలు గుర్తించిన 50 సెంటర్లలో రెండింటి రిజిస్ట్రేషన్లు, తొమ్మిదింటి అనుమతులు తాత్కాలికంగా రద్దు చేశామని చెప్పారు. అలాగే పిసిపిఎండిటి (ూజూచీణు) చట్టం కింద లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఫెర్టిలిటీ సేవల పేరుతో రోగులపై అనవసర ఆర్థిక భారం మోపవద్దని ఆదేశించారు.

ఏపీ మద్యం కేసులో సిట్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం